## తాగు, సాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలి

- కలెక్టరేట్‌లో అధికారులతో మంత్రి కోమటిరెడ్డి సమీక్ష
- తిప్పర్తి, కనగల్ నల్లగొండ పట్టణంలో పర్యటన

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ/నల్లగొండ సిటీ/తిప్పర్తి, మార్చి 16 : వేసవిలో సాగు, తాగు నీటికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన తిప్పర్తి, కనగల్ మండలాల్లోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఏఎమ్మార్సీ ద్వారా సాగు నీరు అందే పలు డిస్ట్రిబ్యూటరీలను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథతో పాటు పలు శాఖల అధికారులతో సాగు, తాగు నీటి సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్వరలోనే వ్యవసాయ క్లస్టర్ల విస్తరణ చేపట్టి అక్కడ అవసరమైన ఏఈఓల నియామకం చేస్తామన్నారు. ఆయకట్టు చివరి రైతులు సాగు నీటి కోసం ఇబ్బంది పడే అవకాశం ఉన్నందున అధికారులు తగిన చర్యలు చేపట్టి నీటి కొరత లేకుండా చూడాలన్నారు. వచ్చే నెలలో రూ.36 కోట్లతో కలెక్టర్ కార్యాలయ అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు మాడ్గులపల్లి పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణం, కొత్త పోలీస్‌క్వార్టర్ల నిర్మాణాలకు రూ.520 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, డీఏఓ శ్రవణ్‌కుమార్, ట్రాన్స్‌కో ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఐబీ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే బాలూనాయక్

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

కొండమల్లేపల్లి, మార్చి 16 : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రూ.90 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మండలంలోని జానిగానితండాలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, వినాయక నగర్‌లో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంకును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్‌ను సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయనీ జమునా మాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణూధర్‌రెడ్డి, డీఈ జీవన్, ఎంపీడీఓ బాలరాజురెడ్డి, పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్‌ఖాన్, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి, దేవరకొండ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, పంచాయతీ కార్యదర్శి డాకూనాయక్ పాల్గొన్నారు.

## పీఎంశ్రీ పథకాన్ని రద్దు చేయాలి : సీఐటీయూ

చిట్యాల, మార్చి 16 : ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే పీఎంశ్రీ పథకాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం చిట్యాల పట్టణంలో నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన జాతీయ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17,18 తేదీల్లో కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరాడు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు దాడి అరుణ, పైళ్ల పద్మ, దాచేపల్లి జ్యోతి, కొత్తపల్లి అపర్ణ, కోమటిరెడ్డి కృష్ణవేణి, గీత, సునీత పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

కట్టంగూర్, మార్చి 16 : కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం కట్టంగూర్‌లోని అమరవీరుల స్మారక భవనంలో జరిగిన పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పంటలు ఎండిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఈ నెల 24 నుంచి 26 వరకు నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మండల కమిటీ సభ్యులు చిలుముల రామస్వామి, కట్ట బక్కయ్య, గుడుగుండ్ల రామకృష్ణ, గడగోజు రవీంద్రాచారి, చిలుకూరి సైదులు, ఊట్కూరి శ్రీను పాల్గొన్నారు.

## స్నేహితుడికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

మక్బూల్ కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

హాలియా, మార్చి 16 : హాలియా పట్టణానికి చెందిన షేక్ మక్బూల్ కొంత కాలంగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న అతడి స్నేహితులు(హాలియా ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1999-2000 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు) ఆదివారం మక్బూల్ ఇంటికి వెళ్లి అతడిని పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 70 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కె.రాజు, పి.వేణుగోపాల్, డి.రాజు, శేఖర్, శివకుమార్, ఖయ్యూం, నరేశ్, జలేందర్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పక్కనే చెత్త

- డంపింగ్ యార్డు ఉన్నా వినియోగంచుకోని పంచాయతీ సిబ్బంది
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

కోల్‌ముంతల్‌పహాడ్ గ్రామంలోని జాతీయ రహదారి పక్కనే చెత్త డంపింగ్ చేసిన పంచాయతీ సిబ్బంది

కొండమల్లేపల్లి, మార్చి 10 : కొండమల్లేపల్లి మండలం కోల్‌ముంతల్‌పహాడ్ గ్రామ శివారులోని 167వ జాతీయ రహదారి పక్కనే చెత్తను డంప్ చేస్తుండడంతో దుర్వాసనతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో రోజువారీగా సేకరించిన చెత్తను సిబ్బంది డంపింగ్ యార్డుకు తీసుకెళ్లకుండా రోడ్డు పక్కనే వేసి వెళ్తున్నారు. రోజుకింత చెత్త పడేస్తుండడంతో ప్రస్తుతం ఆ ప్రాంతంలో చెత్త కుప్ప పేరుకు పోతోంది. దీనికి తోడు ఈ ప్రాంతంలో పందులు స్వైర విహారం చేస్తుండడంతో తీవ్ర దుర్వాసన వస్తున్నది. దాంతో రోడ్డుపై ప్రయాణించే వారు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలోని చాలా గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంటున్నా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.

**డంపింగ్ యార్డు ఉన్నా..**

పల్లెలను పరిశుభ్రంగా ఉంచేందుకు గత ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామ పంచాయతీలో ప్రత్యేకంగా డపింగ్ యార్డులను ఏర్పాటు చేశారు. ట్రాక్టర్ ద్వారా సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులకు తరలించేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం మళ్లీ మామూలే అయ్యింది. గ్రామపంచాయతీ సిబ్బంది సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు కాకుండా ఊరి చివర్లో రోడ్డు పక్కనే పడేసి వెళ్తున్నారు. దాంతో ఆయా ప్రాంతాలు అపరిశుభ్రంగా మారుతుండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. డంపింగ్ యార్డులను పంచాయతీ సిబ్బంది వినియోగించక పోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి పల్లెలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### ప్రమోద సాహితీ కార్యవర్గం ఎన్నిక

చిట్యాల, మార్చి 16 : చిట్యాలకు చెందిన ప్రమోద సాహితీ కార్యవర్గాన్ని ఆదివారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కందిమళ్ల కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా సిలివేరు నరసింహ, అద్దెల లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తాడూరి చంద్రం, కోశాధికారిగా సిలివేరు కృష్ణ, కార్యదర్శులుగా జిట్ట రాజు, సోమిరెడ్డి శంకర్ రెడ్డి, సిలివేరు యాదగిరి, నర్రా భిక్షంరెడ్డి, గౌరవ సలహాదారులుగా కుకుడాల గోవర్ధన్, కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, సాగర్ల సత్తయ్య, పగిడిపాటి నరసింహ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం

నందికొండ, మార్చి 16 : నాగార్జునసాగర్ హిల్‌కాలనీకి చెందిన కంచర్ల రామారావు పక్షవాతంతో బాధపడుతున్నాడు. మన్నెం రంజిత్ యాదవ్ ఆదివారం రామారావును పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు.

### రేషన్ బియ్యం దందా నిర్వహిస్తే చర్యలు

- ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రఘునందన్

మాల్, మార్చి 16: రేషన్ బియ్యంతో దందా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్‌ఫోర్స్ మెంట్ తాసీల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు. ఆదివారం చింతపల్లి మండల కేంద్రంలోని కిరాణా షాపుల్లో ఆయన తనిఖీలు చేపట్టాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జాతీయ ఉత్పత్తి పథకం ద్వారా లభిస్తున్న రేషన్ బియ్యాన్ని కొనడం, అమ్మడం నేరమన్నారు.

### రైలు కిందపడి వ్యక్తి మృతి

దామరచర్ల, మార్చి16: రైలు కింద పడి వ్యక్తి మరణించిన ఘటన మండల కేంద్రం శివారులో ఆదివారం చోటు చేసుకుంది. రైల్వే ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని దామరచర్ల-కొండ్రపోల్ గ్రామాల మధ్య యాదాద్రి పవర్ ప్లాంట్‌కు వెళ్లే రైల్వే గేటు వద్ద పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి (45)మృతదేహం పడి ఉండడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. రైల్వే పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతదేహాన్ని మిర్యాలగూడ దవాఖాన మార్చురీలో భద్ర పర్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

### విద్యా వ్యతిరేక విధానాలపై పోరాడాలి : డీవైఎఫ్ఐ

మునుగోడు, మార్చి16 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాడాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేశ్ పిలుపు నిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం మునుగోడు మండల మహాసభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు యువజనుల పట్ల వసతి తల్లి ప్రేమను చూపుతుందన్నారు. యాసరాని వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా సహాయకార్యదర్శి కట్టా లింగస్వామి, మిర్యాల భరత్ కుమార్, సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, నాయకులు పగిళ్ల పరమేశ్, యాదయ్య, బొడ్డుపల్లి నరేశ్, చెనగోని గణేశ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

గుర్రంపోడ్, మార్చి 16: ఎన్నికల సందర్భంలో ప్రజలకు అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ తర్వాత వాటిని విస్మరించిందని, బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల తరపున ఉండి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ అభిమానుల కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదన్నారు. మహిళలకు, పింఛన్ దారులకు, యువతకు ఇలా అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా వారిని మోసం చేసిందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రజలు గ్రహించారని, స్థానిక సంస్థలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచులు మారం గోపాల్‌రెడ్డి, మునుకుంట్ల బాల్‌రెడ్డి, పోలె రామచంద్రం, వడ్డ్య నాగరాజు నాయక్, నాయకులు కూనురు సైదిరెడ్డి, వేముల యాదయ్య, మునుకుంట్ల రాజేశ్‌రెడ్డి, పాశం వేణుగోపాల్ రెడ్డి, మేకల రఘుపతి రెడ్డి, మేకల నాగిరెడ్డి, కుంటిగొర్ల లింగయ్య, ఐతగోని కృష్ణగౌడ్, కన్నెబోయిన అంజయ్య, జాల మల్లేషం, ప్రశాంత్‌రెడ్డి, శ్రీరాములు,షేక్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

హోలీ సంబురాల్లో పాల్గొన్న గిరిజనులు

## వైభవంగా బంజారా హోలీ సంబురాలు

త్రిపురారం, మార్చి 16: మండలంలోని పెద్దతండా(పానుగోతుతండా)లో ఆదివారం ఉదయం హోలీ సంబురాలను ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన ప్రజలు పానుగోతు నాగునాయక్, కారోబార్ చిన్నానాయక్ ఆధ్వర్యంలో బంజారా నాయకులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెల్లవారు జామున పెద్ద ఎత్తున సమీకరించిన కట్టెలతో కామదహనం చేశారు. మహిళలు, ప్రజలు మంట చుట్టూ తిరుగుతూ ఆడి, పాడారు. కార్యక్రమంలో మంగ్తానాయక్, వస్రాంనాయక్, సునీల్‌నాయక్, హనుమా, బాలూనాయక్, సైదా, నాగునాయక్, మాతృరమేశ్, మాలోతు దశరథ్‌నాయక్ పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి : సీపీఎం

కొండమల్లేపల్లి, మార్చి 16 : మండల కేంద్రంలోని సర్వే నంబర్ 115 ప్రభుత్వ భూమిలో ఇండ్లు లేని పేదలందరికీ ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో 115 సర్వే నంబర్‌లో గుడిసెలు వేసుకొని ఉంటున్న పేద ప్రజలతో మాట్లాడారు. పేదలు 20 సంవత్సరాల నుంచి గుడిసెలు వేసుకొని నివాసముంటున్నా నేటికీ వారికి పట్టాలివ్వలేదన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని. మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు కంబాలపల్లి ఆనంద్, మొగుళ్ల శ్రీనివాస్, లక్ష్మణ్‌నాయక్, కావాలి కృష్ణయ్య, సత్యనారాయణచారి, లక్ష్మమ్మ, రమాదేది, శంకరచారి పాల్గొన్నారు.

## ధాన్యానికి గిట్టుబాటు ధర అందించాలి

- మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని

రైతుల వద్ద ధాన్యాన్ని పరిశీలిస్తున్న పాదూరి గోవర్ధని

వేములపల్లి, మార్చి 16: రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర చెల్లించాలని మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని పంట పొలాల వద్ద రైతుల ధాన్యాన్ని సీపీఎం నాయకులతో కలిసి ఆమె పరిశీలించి మాట్లాడారు. గత యాసంగి సీజన్‌లో క్వింటా రూ.2800కు కొనుగోలు చేసిన మిల్లర్లు ఈ సంవత్సరం సిండికేట్‌గా మారి రూ.2300, 2400 మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో రైతులకు గిట్టుబాటు ధర అందక నష్టపోతున్నారని పేర్కొన్నారు. మిల్లర్లు క్వింటా ధాన్యానికి రూ.2800కు తగ్గకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి, నాయకులు పతాని శ్రీను, ప్రణీత్‌రెడ్డి, పుట్టల వెంకన్న, ఎల్లయ్య, అంజయ్య, సైదులు, నవీన్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న విజ్ఞానజ్యోతి పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

శాలిగౌరారం, మార్చి 16 : మండల కేంద్రంలోని విజ్ఞానజ్యోతి పాఠశాలలో 2006-07 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని ఫక్షన్‌హాల్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులందరూ కలిసి తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

**నవోదయ పాఠశాలలో ..**

గుర్రంపోడు : నవోదయ పాఠశాల పూర్వ విద్యార్థులు

గుర్రంపోడు : స్థానిక నవోదయ ఉన్నత పాఠశాల 2008-09 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ వద్దిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పన్నాల గోపాల్, ఎరుకల రామలింగం, రావుల వెంకటనారాయణ గౌడ్, సైదులుగౌడ్, కీర్తి, పూర్వ విద్యార్థులు రేపాక సుధీర్, వెంకటేశ్, రమేశ్, కళ్యాణి,అనూష, మహేశ్వరి, సంధ్యారాణి, ప్రవళ్లిక, దివ్య పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

చెక్కులను అందజేస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ, మార్చి 16 : వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన 34 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను ఆదివారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అందించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో 34 మందికి రూ.9.45 లక్షల విలువగలిగిన చెక్కులను అందించి మాట్లాడారు. పేదలు ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకొని అప్పుల పాలు కావద్దనే ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తుందన్నారు.

## మాజీ సర్పంచ్‌కు ప్రముఖుల పరామర్శ

వెంకట్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి

చిట్యాల, మార్చి 16 : ఉరుమడ్ల మాజీ సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి ఆదివారం గ్రామానికి వెళ్లి వెంకట్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మదర్ డెయిరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్‌రెడ్డి, నాయకులు సుంకరి యాదగిరి, పెద్దబోయిన సత్తయ్య, రాచకొండ కిష్టయ్య, కొలను వెంకటేశం, మెండె సైదులు, పొన్నం లక్ష్మయ్య, శేఖర్, చిత్రగంటి ప్రవీణ్, సైదులు ఉన్నారు.

## ప్రతి పాఠశాలలో యోగా శిక్షణ ఏర్పాటు చేయాలి

- టీవైటీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రవి కిశోర్

యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ జిల్లా చైర్మన్‌గా సైదులుకు నియామకపత్రం అందిస్తున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవికిశోర్

నల్లగొండ రూరల్/మిర్యాలగూడ, మార్చి 16 : యోగా శిక్షణను ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలని తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రవికిశోర్ కుమార్ కోరారు. ఆదివారం నల్లగొండలోని బీజేపీ కార్యాలయ ఆవరణలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి యోగా టీచర్ల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా కోలా సైదులు, గౌరవాధ్యక్షుడిగా లక్ష్మయ్య, అధ్యక్షుడిగా చాడ పాపిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆచార్య శివ, సెక్రటరీగా బొడ్డుపల్లి సైదులు, దుబ్బ సైదులు, ఉపాధ్యక్షులుగా సుధాకర్, రాచయ్య, సైదులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సుదర్శన్‌రెడ్డి, సుష్మ, సంధ్య, కోశాధికారిగా రాంబాబు, సహాయ కార్యదర్శిగా కరుణాకర్, గోరుంట్ల శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా సైదులు, వెంకటేశ్వర్లు, తాడోజు పిచ్చయ్య, కట్ట మమత, శ్రీవాణి ఎన్నికయ్యారు. అనంతరం కొత్తగా ఏర్పాటైన కార్యవర్గాన్ని యోగా ప్రచార సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాద్, నవీన్, యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి సత్కరించారు.

## బీఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

నందికొండ, మార్చి 16 : బీఆర్ఎస్ పార్టీ పెద్దవూర మండల ఉపాధ్యక్షుడు ముడావత్ శివాజీనాయక్ కుటుంబ సభ్యులను ఆదివారం రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పరామర్శించారు. నాగార్జునసాగర్ ఫైలాన్ కాలనీలో నిర్వహించిన ఆయన ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొని శివాజీనాయక్ చిత్రపటానికి నివాళులర్పించారు. శివాజీనాయక్ బీఆర్ఎస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడినారు. వారి వెంట ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్‌నాయక్, కౌన్సిలర్ రమేశ్‌జీ, పార్టీ పెద్దవూర మండలాధ్యక్షుడు రవినాయక్, నాయకులు గుంటక వెంకటరెడ్డి, కర్ణ బ్రహ్మానందరెడ్డి, ముడావత్ లక్ష్మణ్‌నాయక్,
చంద్రమౌలినాయక్, హరినాయక్, రవినాయక్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

## ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి : సీపీఎం

నోముల గ్రామంలో ఎండిన పంట పొలాలను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

నకిరేకల్, మార్చి 16 : సాగునీరందక ఎండిన పంటలకు వెంటనే నష్టపరిహారం అందించాలని సీపీఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని నోముల గ్రామంలో ఎండిన పంటలను పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు ద్వారా సాగునీరు సరఫరా చేయక పోవడంతో భూగర్భ జలాలు అడుగంటి రైతుల పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు సాగునీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, పార్టీ నాయకులు ఎరుకల అంజయ్య, గ్యార సైదులు పాల్గొన్నారు.

## సైదులు కుటుంబానికి సిద్ధార్థ పరామర్శ

వేములపల్లి, మార్చి 16: మండల కేం